NAMASTHETELANGAANA.COM ePaper

# ఉగాది పురస్కారాల ప్రదానం

## పంచాంగాన్ని ఆవిష్కరించిన సీవీజీ సుబ్రహ్మణ్యం






పురస్కార గ్రహీతలతో జస్టిస్ రోహిణి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

**త్యాగరాయగానసభ, టీ మీడియా:** రాబోయే ఉగాది పండుగను పురస్కరించుకుని గానసభలో ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వంశీ సంస్థల ఆధ్వర్యంలో ఈడ్పుగంటి పద్మజారాణి రూపొందించిన ఉగాది పంచాంగాన్ని తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య సీవీజీ సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ఎదిగినా ఒదిగి ఉండటంతో పాటు తన ఎదుగుదలకు ప్రోత్సాహం అందించినవారిని మరువకుండా ఉన్నప్పుడే అవార్డులు స్వీకరించినందుకు అర్థం ఉంటుందని జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. పురస్కారాలను అందుకున్నవారిని అభినందించారు. వంశీ ఉగాది పురస్కారాలను రాధా, ప్రశాంతి, ఆకెళ్ల రాఘవేంద్ర, ఆకునూరి శారద, టి.జయశ్రీ, రాఘవేంద్రప్రసాద్ అందుకున్నారు. వంశీ–ఉగాది వేద పురస్కారాన్ని డాక్టర్ ఈడ్పుగంటి పద్మజారాణికి వంశీ సంస్థ అందజేసింది.

### రాగ సప్తస్వరం ఆధ్వర్యంలో...

రాగ సప్తస్వరం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను అందజేశారు. జస్టిస్ రోహిణి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డు గ్రహీతలను అభినందించారు. పురస్కార గ్రహీతల్లో డాక్టర్.వాసాప్రభావతి, వింజమూరి సుజాత, జ్యోత్స్న, వీరపనేని పద్మ, బలభద్రిపాత్రుని రమణి, ప్రసూన, పద్మబొమ్మన్న, మంగళ, పోతుకూచి పద్మ ఉన్నారు.